సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా
శనివారం । 27 । జనవరి । 2024





టమాట కిలో రూ.16
కక్కలపల్లి మండీలో శుక్రవారం కిలో టమాట గరిష్ట ధర రూ.16 ప్రకారం పలికింది. కనిష్టం రూ.6, సరాసరి రూ.12 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.



ఉద్యోగుల పక్షపాతి సీఎం జగన్
సీఎం వైఎస్ జగన్ ఉద్యోగుల పక్షపాతి అని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. కారుణ్య నియామకం కింద 12 మందికి పోస్టింగ్‌లు ఇచ్చారు. 8లో

గరిష్టం/కనిష్టం
34.3°/13.9°

జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం చలి వాతావరణం కొనసాగింది. ఆగ్నేయం దిశగా గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో వీచాయి.


పోలీసు పరేడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి

జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి, జేసీ అభిషేక్ తదితరులు


పెనుకొండ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన


సంస్కృతికి అద్దం పడుతూ సాగిన బుక్కపట్నం కేజీబీవీ విద్యార్థుల ప్రదర్శన

ప్రగతి పరుగులు తీయిస్తాం

- సమష్టి కృషితో జిల్లా అభివృద్ధి
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తాం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సాక్షి, పుట్టపర్తి

''నూతనంగా ఏర్పడిన శ్రీసత్యసాయి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రానున్న రోజుల్లోనూ ప్రగతి పరుగులు తీయిస్తాం. ప్రజాప్రతినిధుల సహకారం.. యంత్రాంగం సమష్టి కృషితో జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడతాం. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం'' అని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పుట్టపర్తి సమీపంలోని శిరసాని హిల్స్ పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే మన స్వాతంత్య్రం అన్నారు. మన రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిన వారందరికీ రుణపడి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా జిల్లాలో అన్ని రంగాల వారికి లబ్ధి చేకూరిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామ సచివాలయం, నాడు - నేడు, ఉద్యాన వన, బిందు సేద్యం, పట్టు పరిశ్రమ, జలకళ, మత్స్య, సున్నా వడ్డీ పథకం, వైఎస్సార్ బీమా, ఆరోగ్య శ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న విద్యాకానుక, జల వనరుల శాఖ, కులగణన, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ పథకాలు, జగనన్న చేదోడు, కాపు నేస్తం, మహిళా శిశు సంక్షేమం, వాహనమిత్ర, పంచాయతీ రాజ్, రోడ్లు - భవనాలు, అమృత్ సరోవర్, జలజీవన్ మిషన్, జగనన్న సురక్ష తదితర పథకాల ద్వారా రూ.కోట్లలో లబ్ధి చేకూరిందని వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు.

ప్రసంగంలోని మరిన్ని అంశాలు

- 'డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్' పథకం కింద 15 విడతల్లో జిల్లాలోని 16,28,784 మంది రైతులకు రూ.1,770.75 కోట్ల లబ్ధి చేకూర్చాం.
- ఉచిత విద్యుత్ పథకం ద్వారా జిల్లాలోని 1,63,542 సర్వీసులకు 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.575.98 కోట్లతో గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, పాల శీతలీకరణ కేంద్రాలు, అంగన్‌వాడీలకు నూతన భవన నిర్మాణాలు చేపట్టాం.
- వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా 2023 డిసెంబరు నాటికి 2,74,839 మందికి రూ.981.84 కోట్లు అందజేశాం.
- వైఎస్సార్ చేయూత పథకం ద్వారా నాలుగు విడతల్లో 1,43,808 మంది ఖాతాల్లో రూ.915.53 కోట్లు జమ చేశాం.


భరతమాత వేషధారణలో విద్యార్థిని

- జిల్లాలోని 17,454 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 934.35 కోట్లు మంజూరు చేశాం.
- వైఎస్సార్ ఆసరా కింద నాలుగు విడతల్లో 23,351 సంఘాలకు రూ.721.63 కోట్లు మహిళల ఖాతాల్లో జమ చేశాం.
- వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కింద 3,257


ప్రసంగిస్తున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వ్యాధులకు ఉచిత సేవలు అందించాం. ఇప్పటి వరకు 1,52,130 మందికి శస్త్రచికిత్సలు చేసి రూ.303 కోట్లు ఖర్చు చేయడంతో పాటు 5,31,167 హెల్త్ కార్డులు అందజేశాం.
- అమ్మ ఒడి పథకం ద్వారా జిల్లాలో 1,62,097 మంది తల్లుల ఖాతాల్లో రూ.210.72 కోట్లు జమ చేశాం.
- నాడు - నేడు కింద జిల్లాలోని 1,102 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.319.65 కోట్లు ఖర్చు చేశాం.
- గృహ నిర్మాణ పథకం కింద జిల్లాలో 69,605 ఇళ్లు మంజూరు చేశాం. వాటి కోసం రూ.522.40 కోట్లు కేటాయించాం. మొత్తం 300 లేఅవుట్లు నిర్మించాం.
- 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష' పథకం కింద రూ.వెయ్యి కోట్లతో 416 గ్రామాల్లో రీసర్వే ప్రారంభించాం. ఇప్పటికే 121 గ్రామాల్లో ఆర్ఓఆర్ పూర్తి చేశాం.
- జిల్లాలో 544 గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా 33,98,418 మందికి 347 రకాల ప్రభుత్వ సేవలు అందించాం.
- గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు జిల్లాలో 'ఆడుదాం ఆంధ్ర' నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు 1,06,165 మంది పురుషులు, 51,993 మంది మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.
- మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన 'దిశ' యాప్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటి వరకు 1,29,485 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 558 మంది యాప్ ద్వారా ఫిర్యాదులు అందగా, 37 కేసుల్లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరో 523 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు.
- వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఐదు విడతల్లో 76,159 మందికి రూ.182.78 కోట్లు మంజూరు చేశాం.
- 'గడప గడపకూ మన ప్రభుత్వం' లో భాగంగా ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షలు చొప్పున నిధులు కేటాయించి.. వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేశాం.
- జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా 353 గ్రామ పంచాయతీలను విజువల్లీ క్లీన్ పంచాయతీలు తీర్చిదిద్దాం.


కలెక్టర్‌కు పూలబొకే అందిస్తున్న పోలీసు జాగిలం

మురిసిన మువ్వన్నెల జెండా
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న 'సంక్షేమ' శకటాల ప్రదర్శన

గణతంత్ర వేడుకలు పండుగ వాతావరణంలో కోలాహలంగా జరిగాయి. శిరసాని హిల్స్‌లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలు ఆద్యంతం దేశభక్తిని చాటాయి. పరేడ్ మైదానం చుట్టూ మువ్వన్నెల జెండా రంగులతో కూడిన బెలూన్లు అబ్బురపరిచాయి. వేడుకల్లో భాగంగా జీవనజ్యోతి (ధర్మవరం), కేజీబీవీ (బుక్కపట్నం), కేజీబీవీ (పుట్టపర్తి), సాంఘిక సంక్షేమ పాఠశాల (గోరంట్ల), సాంఘిక సంక్షేమ పాఠశాల (పెనుకొండ), డైట్ కాలేజ్ (బుక్కపట్నం) విద్యార్థులు దేశభక్తి గేయాలకు నృత్యం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన ద్వారా సంక్షేమ పథకాల గురించి చక్కగా వివరించారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ, ఉద్యాన, పట్టు, మత్స్య, మెప్మా, డీఆర్‌డీఏ తదితర శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబసభ్యులకు కలెక్టర్, ఎస్పీ సన్మానించారు. అనంతరం 62 మంది జిల్లా అధికారులకు, మరో 459 మంది ఉద్యోగులకు, తర్వాత పలు విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన కొందరికి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .


వేడుకల్లో పాల్గొన్న ఎంపీ గోరంట్ల మాధవ్, పలువురు జిల్లా అధికారులు


దేశభక్తిని చాటుతూ ప్రదర్శన నిర్వహిస్తున్న బుక్కపట్నం డైట్ కళాశాల విద్యార్థులు


పుట్టపర్తి కేజీబీవీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

న్యూస్‌రీల్

ఖాద్రీశుని సేవలో జస్టిస్ మన్మథరావు


న్యాయమూర్తికి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

కదిరి టౌన్: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.మన్మథరావు శుక్రవారం ఖాద్రీశుని సేవలో గడిపారు. ఉదయం కుటుంబ సమేతంగా కదిరిలోని లక్ష్మీనరసింహా స్వామి ఆలయానికి విచ్చేసిన ఆయన అమ్మవారికి, ఖాద్రీశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు జస్టిస్ మన్మథరావుకు ఆలయ అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆలయ విశిష్టతను తెలిపారు. దర్శనం అనంతరం దుశ్శాలువాతో సన్మానించారు. తీర్థప్రసాదాలతో పాటు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో కదిరి న్యాయమూర్తులు జయలక్ష్మి, ప్రతిమ, ఆర్డీఓ వంశీకృష్ణ, తహసీల్దార్ సునీత, డీఎస్పీ శ్రీలత, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, ఆలయ ఈఓ వి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో జిల్లా కోర్టు ఏర్పాటు చేయండి

ప్రశాంతి నిలయం: పుట్టపర్తిలో జిల్లా కోర్టు కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్ పోలియో జడ్జి మన్మథరావుకు పుట్టపర్తి బార్ అసోసియేషన్ సభ్యులు విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం సత్యసాయి మహాసమాధి దర్శనార్థం ప్రశాంతి నిలయానికి చేరుకున్న హైకోర్టు జడ్జిని అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి గంగిరెడ్డి ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం అందజేశారు. అనంతపురంలో అన్ని కోర్టులు ఒకే సముదాయంలో ఉన్నట్లుగా నూతనంగా ఏర్పాటైన శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో జిల్లా కోర్టు కాంప్లెక్సు ఏర్పాటు చేయాలని కోరారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

- 'వైఎస్సార్ రైతు విజయ సంకల్ప యాత్ర'లో ఎమ్మెల్యే దుద్దుకుంట
- 8వ రోజు కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లో సాగిన పాదయాత్ర
- గ్రామగ్రామాన ఎమ్మెల్యేకు పూలవర్షంతో ఘన స్వాగతం

పుట్టపర్తి: నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ కృష్ణా జలాలతో నింపి రైతు కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని 193 చెరువులను కృష్ణా జలాలతో నింపే పనులకు శ్రీకారం చుడుతూ ఎమ్మెల్యే చేపట్టిన 'డాక్టర్ వైఎస్సార్ రైతు విజయ సంకల్ప యాత్ర' 8వ రోజు శుక్రవారం కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లో సాగింది. ఉదయం కొత్తచెరువు మండలం తలమర్లలో పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఇరగంపల్లి, వంగంపల్లి, నాగిరెడ్డిపల్లి, కొత్తచెరువు, బుక్కపట్నం, జానకంపల్లి మీదుగా రాత్రి పుట్టపర్తి పట్టణ పరిధిలోని కర్నాటక నాగేపల్లికి చేరుకున్నారు. పాదయాత్ర బుక్కపట్నం చెరువుపైకి చేరుకోగానే మండలంలోని వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. స్థానిక నేతలు పూలవర్షం కురిపించారు. జై జగన్, జై శ్రీధర్‌రెడ్డి అంటూ నినాదాలు హోరెత్తించారు. బుక్కపట్నం, జానకంపల్లి యూత్ నాయకులు గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు.

పుట్టపర్తి.. కోనసీమలా మారుతుంది

హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలతో 193 చెరువులు నింపేందుకు రూ.864 కోట్లతో పనులకు గత వారం శ్రీకారం చుట్టామని, ఇవి పూర్తయితే పుట్టపర్తి నియోజకవర్గం కోనసీమలా మారుతుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. 'వైఎస్సార్ రైతు విజయ సంకల్ప పాదయాత్ర'లో భాగంగా శుక్రవారం కొత్తచెరువు, బుక్కపట్నం మండల కేంద్రాల్లో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడటమే లక్ష్యంగా సీఎం జగనన్న సహకారంతో ఈ బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులను నింపేందుకు నల్లమాడ మండలం పాతబత్తలపల్లి పంచాయతీ ఎన్.ఎనుములవారిపల్లి సమీపంలో నల్లకొండ వద్ద ఒక రిజర్వాయర్, పుట్టపర్తి మండలం గాజులపల్లి వద్ద మరో రిజర్వాయర్ నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇన్ని మంచి పనులు చేసిన తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. పాదయాత్రలో 'పుడా' చైర్‌పర్సన్ లక్ష్మీనర్సమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, జెడ్పీటీసీలు శ్రీలతారెడ్డి, గంగాదేవి, మహాలక్ష్మి, ఎంపీపీలు గాయత్రి, శ్రీధర్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీలు రామచంద్ర, రఫీ, వెంకట్రాముడు, భాస్కర్, బోయ ఎల్లప్ప, సుబ్బారావు, బాబు, పార్టీ పుట్టపర్తి మండల మాజీ కన్వీనర్ గంగాద్రి, పార్టీ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు షాన్‌షేట్, కొత్తచెరువు, బుక్కపట్నం మండల కన్వీనర్లు జగన్‌మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సర్పంచులు నాగలక్ష్మి, రూప, రాధా నాగరాజు, ఎమ్మెల్యే సతీమణి అపర్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప, సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, పార్టీ నాయకుడు రెడ్డెప్పరెడ్డి, మైనార్టీ సెల్ మండల కన్వీనర్ కదీర్, పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిలర్ సాయిగీత, రాష్ట్ర బలిజ/బట్రాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల, పార్టీ నాయకులు మటన్ శంకర్, దాల్ మిల్ సూరి, శ్యామ్‌సుందర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తల్లం మల్లికార్జున, పెనుజూరి మహేష్, పతంజలి, ఈశ్వర్, ఓబిలేసు, నారాయణస్వామి, కుమారి, కవిత పాల్గొన్నారు.


బుక్కపట్నం చెరువు కట్టపై ఎమ్మెల్యే శ్రీధరర్‌రెడ్డి వెంట పాదయాత్ర చేస్తున్న రైతులు, కార్యకర్తలు


ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి హారతులు పడుతున్న మహిళలు


ఎమ్మెల్యే సతీమణి అపర్ణారెడ్డితోపాటు పాదయాత్రలో పాల్గొన్న మహిళలు

పొత్తుతో పవన్ చిత్తు ఖాయం

- వెన్నుపోటు చంద్రబాబుకు పవన్ ఓ లెక్కా?
- చంద్రబాబు స్క్రిప్ట్ చదువుతున్న షర్మిల
- విలేకరుల సమావేశంలో మంత్రి ఉషశ్రీ చరణ్

పెనుకొండ: టీడీపీతో అనైతిక పొత్తుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్తుకావడం ఖాయమని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. పవన్‌ను ద్వారా ఓట్లు దండుకుని ముఖ్యమంత్రి కావాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు. కానీ రాజకీయ భిక్షపెట్టి, పిల్లనిచ్చిన సొంత మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ ఒక లెక్క కాదన్నారు. శుక్రవారం ఆమె.. కౌన్సిలర్ సుధాకరరెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు పొత్తు ధర్మం పాటించడం లేదని పవన్ కళ్యాణ్ అంటున్నారని, కానీ ఇది ఆరంభం మాత్రమేనని అతను గుర్తించాలన్నారు. త్వరలోనే చంద్రబాబు అసలు స్వరూపం ఏమిటో పవన్‌కళ్యాణ్‌కు తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా కొంత వాస్తవాన్ని తెలుసుకున్న పవన్ కళ్యాణ్ చంద్రబాబు పట్ల జాగ్రత్తతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే ఎన్టీఆర్‌ను వెనుపోటు పొడిచినట్లే పవన్ కళ్యాణ్‌ను కూడా చంద్రబాబు వెన్నుపోటు పొడవడం ఖాయమని మంత్రి తెలిపారు.

షర్మిల మాటలను ప్రజలు నమ్మరు..

ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మాటలను ఏపీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మంత్రి అన్నారు. వారం రోజులుగా ఆమె చేస్తున్న విమర్శలు చూస్తుంటే టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నట్లుగా ఉందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అందుకే ఆమె మాటలకు విలువలేకుండా పోయాయన్నారు. ఇప్పుడు ఏపీ గురించి బాధపడుతున్న షర్మిల ఇన్నాళ్లు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఏపీసీసీ చీఫ్ షర్మిల, టీడీపీ, జనసేన వల్ల వైఎస్సార్ సీపీకి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఒక్క వైఎస్సార్ సీపీ దక్కిందన్నారు. అందుకే జనమంతా జగన్ వెంట నడుస్తున్నారన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా, ఎంత మంది కలిసి విష ప్రచారం చేసినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అన్ని స్థానాల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని, పేదలందరూ సంతోషంగా ఉంటారన్నారు. సమావేశంలో ఏజీపీ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కొండల రాయుడు, మాజీ కన్వీనర్ వెంకటరాముడు, ఎంపీటీసీ శివయ్య, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెనుకొండలో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఉష శ్రీచరణ్

38 మంది ఎంపీడీఓల బదిలీ

అనంతపురం సిటీ: ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 38 మంది ఎంపీడీఓలు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. వారిలో 23 మంది కర్నూలు జిల్లాకు, 15 మంది వైఎస్సార్ జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్లుగా ఒకే జిల్లాలో పని చేసిన వారితో పాటు సొంత జిల్లా కలిగిన వారిని కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు బదిలీ చేసింది.

'అనంత'కు 35 మంది ఎంపీడీఓల రాక

కర్నూలు జిల్లాకు చెందిన 42 మంది ఎంపీడీఓలను ప్రభుత్వం బదిలీ చేసింది. వారిలో 35 మందిని ఉమ్మడి అనంతపురం జిల్లాకు, మిగిలిన ఏడుగురిని వైఎస్సార్ జిల్లాకు బదిలీపై పంపారు. వీరందరికీ ఆయా జిల్లాల కలెక్టర్లు మండలాలు కేటాయిస్తారు.



క్లుప్తంగా

ఉద్యోగుల పక్షపాతి సీఎం జగన్

• జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



కారుణ్య నియామక ఉత్తర్వులు అందుకున్న వారితో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సీఈఓ వైఖోమ్ నిదియాదేవి

అనంతపురం సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. ఉద్యోగుల హక్కులు కాపాడటమే కాకుండా, వారిని ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనని పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పని చేస్తూ చనిపోయిన ఉద్యోగుల వారసులు 12 మందికి కారుణ్య నియామకాల కింద కార్యాలయ సబార్డినేట్లుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ.. గ్రూపులు, యూనియన్లకు దూరంగా ఉంటూ ప్రభుత్వ లక్ష్య సాధనలో ఉద్యోగులు కార్యోన్ముఖులు కావాలని కోరారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారందరికీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి శుభాకాంక్షలు తెలిపారు. కేటాయించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. డిప్యూటీ సీఈఓ లలితబాయి, జెడ్పీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మర్తాడు షేక్ రఫీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతుడు నరసింహమూర్తి

మడకశిరరూరల్: మండల సరిహద్దులోని కర్ణాటకలో చంద్రబావి సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మడకశిర మండలం హరేసముద్రానికి చెందిన నరసింహమూర్తి (29) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాలమేరకు.. నరసింహమూర్తి ద్విచక్ర వాహనంలో చంద్రబావి వైపు వెళ్తున్నాడు. అయితే చంద్రబావి సమీపంలో ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి బారికేడ్‌ను ఢీ కొన్నాడు. దీంతో నరసింహమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కుమారుడి మృతితో నరసింహమూర్తి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో హరేసముద్రం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.



ప్రథమ స్థానం దక్కించుకున్న ఓటరును చైతన్యపరిచే శకటం



ద్వితీయ స్థానంలో నిలిచిన పంచాయతీరాజ్ శకటం



తృతీయ స్థానంలో నిలిచిన విద్యాశాఖ శకటం

ఆకట్టుకున్న ప్రగతి రథాలు

పుట్టపర్తి టౌన్: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు ఉట్టిపడేలా గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఓటరును చైతన్య పరిచే శకటానికి ప్రథమ బహుమతి, పంచాయతీరాజ్ శకటానికి ద్వితీయ, విద్యా శకటానికి తృతీయ బహుమతులు దక్కాయి. ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ అరుణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎస్పీ మాధవరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

• ఉత్తమ సేవలకు పురస్కారం



కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్

గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 510 మంది జిల్లా అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ అరుణ్‌బాబు ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఈ మేరకు వారిని ప్రత్యేకంగా అభినందించారు.



శ్రీనివాసులు, ధర్మవరం డీఎస్పీ
వాసుదేవన్, పుట్టపర్తి డీఎస్పీ
విజయ్ కుమార్, ఏఆర్ డీఎస్పీ
సుబ్బరాయుడు, గోరంట్ల సీఐ
రవీంద్రారెడ్డి, ఎస్‌బీ సీఐ
వి.శ్రీనివాస్, సీఐ హిందూపురం వన్‌టౌన్
సురేశ్‌బాబు, మడకశిర సీఐ
హేమంత్ కుమార్, సీఐ, ఎస్పీ ఆఫీస్



పి.కొండయ్య, జిల్లా రెవెన్యూ అధికారి
కేఎస్ భాగ్యరేఖ, ఆర్డీఓ, పుట్టపర్తి
జి.రమేశ్‌రెడ్డి, ఆర్డీఓ, ధర్మవరం
విజయ్‌కుమార్, సీపీఓ
వైవీ సుబ్బారావు, వ్యవసాయశాఖాధికారి
జి.చంద్రశేఖర్, ఉద్యానశాఖాధికారి
బి.సుదర్శన్, ఏపీఎంఐపీ అధికారి
డి.పద్మమ్మ, పట్టుశాఖ అధికారిణి
శ్యామల, సామాజిక అటవీ శాఖాధికారి
ఎస్వీ కృష్ణారెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌ఓ
ఎం.తిప్పేంద్ర నాయక్, డీసీహెచ్‌ఎస్
జి.విజయ్‌కుమార్, డీపీఓ
కేఎన్ నరసయ్య, డీఆర్‌డీఏ పీడీ
ఐ.శివరంగప్రసాద్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి
మోహన్‌రామ్, ఎస్టీ వెల్ఫేర్ అధికారి
నిర్మల జ్యోతి, బీసీ వెల్ఫేర్ అధికారి
ఎస్.లక్ష్మీకుమారి, ఐసీడీఎస్ పీడీ
కె.వెంకటనారాయణ, హౌసింగ్ పీడీ
యు.మీనాక్షి, డీఈఓ
ఎస్.చాంద్‌బాషా, పరిశ్రమల శాఖాధికారి
ఎస్ఎన్ కరుణసాగర్‌రెడ్డి, రవాణాశాఖాధికారి
జీపీ రామకృష్ణ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ అధికారి
వేలాయుధం, ఏడీ, సమాచారశాఖ
వంశీకృష్ణభార్గవ్, మున్సిపల్ కమిషనర్, పెనుకొండ
సంజీవయ్య, ఆర్‌అండ్‌బీ ఇంజినీర్
ఎ.గోపాల్‌రెడ్డి, ఎస్‌ఈ, పంచాయతీరాజ్
పి.రషీద్‌ఖాన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి
శివారెడ్డి, సచివాలయాల నోడల్ అధికారి
ఎస్.శుభదాస్, పశుసంవర్ధకశాఖాధికారి
గంగాధర్, జలవనరుల శాఖాధికారి
రవీంద్రనాథ్‌రెడ్డి, అటవీ శాఖాధికారి
జె.సంజప్ప, ఈఈ, ట్రాన్స్‌కో
బి.ఉదయ్‌భాస్కర్, స్పోర్ట్స్ చీఫ్ కోచ్
ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, మత్స్యశాఖాధికారి
కె.విజయప్రసాద్, డ్వామా పీడీ
ఎంఎల్ఎన్ మూర్తి, మార్కెటింగ్ అధికారి
అశ్వర్థ నారాయణ నాయక్, డీఎం, సివిల్ సప్లయీస్
హరిబాబు, మున్సిపల్ కమిషనర్, కదిరి
మహమ్మద్ రఫీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి
అబ్దుల్ రసూల్, ఏడీ, దివ్యాంగులశాఖ
ఎ.రఘునాథరెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్
జి.నరసింహమూర్తి, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ ఆఫీసర్
కృష్ణానాయక్, కోఆపరేటివ్ ఆఫీసర్
సి.సూర్యనారాయణ, కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్
క్రిష్ణకుమారి, డీఆర్ (స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్)
నాగమల్లిక, ట్రెజరీ ఆఫీసర్
మురళీకృష్ణ, కోఆర్డినేటింగ్ ఆఫీసర్
మధుసూదన్, ప్రజా రవాణా అధికారి
రాంభూపాల్‌రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్
ఎస్.ప్రమోద్ కుమార్, హిందూపురం మున్సిపల్ కమిషనర్
ఇక్బాల్, దిశ ఎస్‌ఐ
డాక్టర్ క్రిష్ణయ్య, పుట్టపర్తి మెడికల్ ఆఫీసర్
డీటీ రాజశేఖర్, కలెక్టర్ పేషీ
అనుపమ, సూపరింటెండెంట్
శ్రీహర్ష, సీఐ, ఎస్పీ ఆఫీస్
రాజశేఖర్‌రెడ్డి, ఏఆర్ సీఐ
నవీన్ కుమార్, పుట్టపర్తి తహసీల్దార్
ముకుంద, డీటీ
రోహిల్ కుమార్, సూపరింటెండెంట్, హిందూపురం జిల్లా ఆస్పత్రి
సి.నివేదిత, జిల్లా మలేరియా అధికారి
కేఎస్ నరేశ్ క్రిష్ణ, చిలమత్తూరు ఎంపీడీఓ
హిమవాణి, జిల్లా సచివాలయాల కోఆర్డినేటర్
సురేష్‌కుమార్ కలెక్టర్ సీసీ



అగ్నిమాపకశాఖ సిబ్బంది ప్రదర్శన



ఉపాధి కూలీల ప్రదర్శన



దిశ పోలీసుల ప్రదర్శన

ముగిసిన బ్రహ్మోత్సవాలు



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

పావగడ: నాగలమడక గ్రామంలో వెలసిన అంత్య సుబ్రహ్మణ్యం స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉదయం స్వామి మూల విరాట్‌కు ఆలయ ప్రధాన అర్చకుడు బదరీనాథ్ నేతృత్వంలో ప్రాతఃకాల షోడశ ఉపచార పూజా సహిత పంచామృతాభిషేకం, మహాన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, అష్టోత్తర సహిత సహస్ర నామ కుంకుమార్చన, ప్రాకారోత్సవం జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారికి పూజలు సమర్పించారు.

108లో ప్రసవం

• తల్లీబిడ్డ సురక్షితం



చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న 108 సిబ్బంది

ఓడీచెరువు: మండల పరిధిలోని అల్లాపల్లి పంచాయతీ గౌనిపల్లికి చెందిన ప్రసాద్ భార్య బి.మధు 108 వాహనంలో ప్రసవించింది. వివరాలు.. శుక్రవారం బి.మధుకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది హుటాహుటిన గౌనిపల్లికి చేరుకున్నారు. గర్భిణి స్త్రీ మధును ఓడీచెరువు పీహెచ్‌సీకి తరలిస్తుండగా అల్లాపల్లి వద్ద నొప్పులు అధికం అయ్యాయి. ఈఎమ్‌టీ హరి, పైలెట్ సనావుల్లా 108 లోనే సుఖ ప్రసవం చేశారు. మధు పండంటి ఆడబిడ్డకు జన్మించింది. సకాలంలో స్పందించిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

డివిజన్‌ను అభివృద్ధి పట్టాలపై నడుపుదాం



జెండా ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న డీఆర్‌ఎం వినీత్‌సింగ్



జీఆర్‌పీ ఎస్పీ చౌడశ్వరి నుంచి సేవా పతకం అందుకుంటున్న సీఐ నగేష్‌బాబు

• డీఆర్‌ఎం వినీత్‌సింగ్

గుంతకల్లు: ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేస్తూ గుంతకల్లు డివిజన్‌ను అభివృద్ధి పట్టాలపై నడుపుదామని డీఆర్‌ఎం వినీత్‌సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రైల్వే క్రీడా మైదనంలో గణతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్‌పీఎఫ్‌లు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనజర్ అరుణ్‌కుమార్ జైన్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. రైల్వే హైస్కూల్, చందమామ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం డీఆర్‌ఎం రైల్వే ఆస్పత్రికి చేరుకుని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం సుధాకర్, సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహన్, సీనియర్ డీఎఫ్‌ఎం అక్కిరెడ్డి, ఆర్‌పీఎఫ్ డివిజనల్ కమిషనర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీఆర్‌పీ ఎస్పీ కార్యాలయంలో...

స్థానిక జీఆర్‌పీ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కే.చౌడేశ్వరీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది నేరాల ఛేదనలో ప్రతిభ చూపిన పలువురు జీఆర్‌పీ సీఐ, ఎస్‌ఐ, కానిస్టేబుళ్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఇక రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, ఎంప్లాయీస్ సంఘ్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కే.ప్రభాకర్, ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో డివిజనల్ అధ్యక్షుడు కురబ గంగాధర్, కోశాధికారి ఇనాయతుల్లా తదితరులు జెండా ఆవిష్కరించారు. ఎంవీఐ కార్యాలయంలో మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాజాబాబు జెండా ఆవిష్కరించారు.